క్లుప్తంగా

ఘనంగా వెంకటేశ్వరుని ఆలయ ప్రతిష్ట



రేపల్లె రూరల్: మండలంలోని పోటుమెరక గ్రామంలో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. రూ.10 లక్షల తిరుమల తిరుపతి దేవస్థాన శ్రీవాణి ట్రస్ట్ నిధులతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని ప్రారంభించి జీవ ధ్వజస్తంభాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా వేదమంత్రోచ్చరణలు, మేళతాళాల నడుమ వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక అభిషేకాలు, హోమాది పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్యబాబు, సర్పంచ్ కాగితాల హనుమప్రసాద్, సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు రేపల్లె చెంచయ్య, సుందర రామరెడ్డి, కామయ్య, నాగరాజు, వాలేశ్వరరావు, లీలాకృష్ణ, కట్టా మహేష్, జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, కన్వీనర్ పేరం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు అద్దంకి మండలంలో జగనన్నకు చెబుదాం

బాపట్ల: అద్దంకి మండలంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిస్తునట్లు కలెక్టర్ పి.రంజిత్‌బాషా ఒక ప్రకటనలో తెలిపారు. అద్దంకి పట్టణంలోని నాగులపాడు రోడ్లులోని కామేపల్లి కల్యాణ మండపంలో శుక్రవారం ఉదయం 10.30 గంటలకు స్పందన కార్యక్రమం జరుగుతుందన్నారు. అద్దంకి మండలంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

"వై ఏపీ నీడ్స్ జగన్" మొదటి విడత కార్యక్రమం షెడ్యూల్ ఇదే

భట్టిప్రోలు: 'వై ఏపీ నీడ్స్ జగన్' (ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే) మొదటి విడత కార్యక్రమం షెడ్యూల్‌ను ఎంపీడీవో గుమ్మా చంద్ర శేఖరరావు గురువారం ప్రకటించారు. శుక్రవారం భట్టిప్రోలు-2, 14న గొరిగపూడి, 15న ఐలవరం-1, 16న ఐలవరం-2, 17న కోనేటిపురం, 20న ఓలేరు, 21న పల్లెకోన, 22న పెదలంక, 23న పెదపులివర్రు సచివాలయాల పరిధిలో కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.

నేడు మహిళా సమాఖ్య సమావేశం

భట్టిప్రోలు: మండల మహిళా సమాఖ్య వార్షిక సర్వసభ్య సమావేశం శుక్రవారం భట్టిప్రోలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో జరుగుతుందని ఏపీఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ గురువారం తెలిపారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

చుండూరు (భట్టిప్రోలు): 56వ గంథ్రాలయ వారోత్సవాలలో భాగంగా ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు చుండూరు మండలం వలివేరు, వేటపాలెం, యడ్లపల్లి గ్రంథాలయాలలో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారులు శివకుమార్, గోపీనాథ్, గిరిజా సుందరీలు గురువారం తెలిపారు.

వెల్లటూరు సర్పంచ్ రాజీనామా

భట్టిప్రోలు: భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామ సర్పంచ్ పదవికి చౌటూరి లక్ష్మి గురువారం రాజీనామా చేశారు. ఈ మేరకు ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖరరావుకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రాజీనామా పత్రాన్ని అందచేశారు. రాజీనామా పత్రాన్ని జిల్లా అధికారి రాంబాబుకు పంపనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. 2021 మార్చి 4న జరిగిన ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2021 ఏప్రిల్ 3వ తేదీన ఆమె బాధ్యతలు స్వీకరించారు. రెండున్నర సంవత్సరాలు లక్ష్మి, ఉప సర్పంచిగా బాధ్యతలు నిర్వహిస్తున్న బొజ్జా రవి కుమార్ రెండున్నరేళ్లు సర్పంచ్‌గా వ్యవహరించనున్నట్లు ఒడంబడిక చేసుకున్నారు. ఆ మాట ప్రకారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున వెల్లటూరు స్వగ్రామం కావడంతో ఆయన ఆదేశానుసారం లక్ష్మి రాజీనామా చేశారు. సర్పంచ్ ఎన్నిక నోటిఫికేషన్ విడుదలైన తరువాత ఈ పదవి భర్తీ కానుంది. ఎంపీడీవో వెంట పంచాయతీ కార్యదర్శి ఎ. రామ్ కుమార్, నాయకులు, గురిందపల్లి సునీల్, చౌటూరి రవీంద్రలు ఉన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

రేపల్లె: ప్రతి ఒక్కరిలో న్యాయశాఖ చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని సీనియరల్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వర్లు చెప్పారు. న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఐసీడీఎస్ సెక్టార్ కార్యాలయంలో చట్టాలపై అంగన్‌వాడీ కార్యకర్తలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. చట్టాలు అందరికీ సమానమేనని చెప్పారు. మహిళలకై ప్రత్యేక చట్టాలు ఉన్నాయన్నారు. ప్రజలకు చట్టాలపై కనీస అవగాహన కల్పించేందుకు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పలు సదస్సులు నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా న్యాయ సేవా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించటంతో పాటు బాల్య వివాహాలు, బాలల హక్కులు, వరకట్నం, మనోవర్తి తది తర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎల్.జగదీష్‌కుమార్, న్యాయవాదులు శ్రీనివాసరావు, హరికుమార్, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కర్లపాలెంలో సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రఘుపతి



వైఎస్సార్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



చెరుకుపల్లిలో జండా ఆవిష్కరించి మాట్లాడుతున్న ఎంపీపీ రత్నప్రసాద్



కొల్లూరులో రాత్రి భోజనం అనంతరం చర్చించుకుంటున్న నాయకులు



కర్లపాలెం సభలో మాట్లాడుతున్న బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి

సంక్షేమ పథకాలతో అందరికీ లబ్ధి

- రాష్ట్రంలో అవినీతి రహిత పరిపాలన
- ఎమ్మెల్యే కోన రఘుపతి
- కర్లపాలెంలో 56 కోట్ల మేర అభివృద్ధి సంక్షేమ పథకాలు
- పల్లె నిద్ర చేసిన వైఎస్సార్ సీపీ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

వేమూరు: ప్రభుత్వం సంక్షేమ పథకాలు ద్వారా అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వం అకౌంట్‌లో రూ 32 కోట్లు జమ చేసిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. వేమూరు గ్రామ సచివాలయం-1 వద్ద ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి లాంఛనంగా గురువారం ప్రారంభించారు. లబ్ధిదారుల బోర్డును మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత సంక్షేమ పథకాలు పార్టీలకు, మతాలకు, కులాలకు అతీతంగా అందించడం జరిగిందని ఆయన చెప్పారు. వేమూరు మండల కేంద్రంలో గ్రామ సచివాలయం-1 పరిధిలో లబ్ధిదారులకు రూ.32 కోట్లు జమ చేశారని ఆయన తెలిపారు. లబ్ధిదారులకు రూ.30,65,70,192 లబ్ధిదారులకు అకౌంట్‌లలో జమ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ యలమాటి మోహన్, గ్రామ సర్పంచ్ సజ్జ లక్ష్మీ తిరుపతమ్మ, జడ్పీటీసీ గాజుల హేమలత, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ బొంత అర్జునరావు, కోగంటి లవకుమార్, బొల్లిశెట్టి ప్రభాకర్, జొన్న మేరీస్‌బాబు, దాసరి ముత్తయ్య, గాజుల మోహన్, గాజుల భానుప్రకాష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నే రావాలి

కర్లపాలెం: గ్రామ సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలను ఏర్పాటు చేసి ఎలాంటి అవినీతి లేకుండా సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందిస్తున్న యువ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ మనకు సీఎం కావాలని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. కర్లపాలెం గ్రామ సచివాలయం వద్ద గురువారం సాయంత్రం జరిగిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమానికి ఎమ్మెల్యే కోన రఘుపతి ముఖ్య అతిథిగా హాజరై వైఎస్సార్ సీపీ జండా ఆవిష్కరించారు. సచివాలయం వద్ద సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించి సర్పంచ్ నక్కా లలిత కుమారి అధ్యక్షతన జరిగిన సభలో అభివృద్ధి సంక్షేమ పథకాల బుక్‌లెట్స్‌ను ఆవిష్కరించి ప్రసంగించారు.

కరోనా విలయాన్ని తట్టుకుని..

రాష్ట్రం ఆర్థికంగా వెనుకబాటులో ఉన్నప్పటికీ కరోనా కష్ట కాలంలో సచివాలయాల ద్వారా వలంటీర్ల ద్వారా ప్రజల ఆరోగ్యం ఎలా ఉందో తెలుసుకుని కరోనా వైరస్ సోకిన వారికి మంచి వైద్యం అందించటంతో పాటు మంచి పౌష్టికాహారం అందించిన సీఎం జగన్ మళ్లీ మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలి అని కోన రఘుపతి చెప్పారు.

జిల్లా రూపకర్త..

బాపట్లను జిల్లా చేయటంతో పాటు 550 కోట్లతో మెడికల్ కళాశాల ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి మంజూరు చేసిన జగన్ మళ్ళీ సీఎంగా రావాలని కోన తెలిపారు. గత ప్రభుత్వంలో ఇలాంటి పథకాలేమీ లేవని సీఎం పేదల అభ్యున్నతి కోసం పనిచేస్తున్నారని కోన చెప్పారు.

నేతల పల్లె నిద్ర

వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, జెడ్పీటీసీ సభ్యులు పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, గ్రామ వలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారధులతో కలసి ఇంటింటికీ వెళ్ళి ఆ గృహంలోని వారికి ఇప్పటి వరకు ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి మళ్లీ మనకు సీఎం జగన్ ముఖ్యమంత్రిగా కావాలా వద్దా అని అడిగి తెలుసుకున్నారు. సీఎం జగన్ ప్రభుత్వానికి ప్రజలు పదికి పది మార్కులు వేస్తున్నారని నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ నక్కా లలితకుమారి గృహంలో పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ నక్కా లలితకుమారి, తహసీల్దార్ కేశవ నారాయణరావు, ఈవోపీఆర్డీ ఎలీషాబాబు, ఏపీఎం శ్రీనివాసుల రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, జెడ్పీటీసీ సభ్యుడు పిట్ల వేణుగోపాల్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, వైస్ ఎంపీపీలు పందరబోయిన సుబ్బారావు, కాగిత బుల్లియ్య, సర్పంచ్‌లు నాదెండ్ల భానుప్రసాద్, యల్లావుల సురేష్ రాదవ్, అక్కల శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీలు అమీర్‌బేగ్, ఆసిఫ్ అలీ, రాతంశెట్టి లక్ష్మణరావు, కంకిపాటి హైమావతి, నాయకులు మందపాటి పరమానంద కుమార్, ఆట్ల నాగేశ్వరరెడ్డి, మరకా పెద వెంకటేశ్వర్లు, నాగరాజు, షేక్ తాజుద్దీన్ గొర్ల సుబ్బారావు, గురపసాల జగ్గయ్య, కారంకి భావన్నారాయణ, కాగిత ఆనందరావు, దేవరకొండ రమేష్, గొర్ల సుబ్బారావు, దొంతిరెడ్డి శివారెడ్డి, కాసాని వరప్రసాద్, మార్పు బెనర్జి, పఠాన్, సాగర్, ఇమ్రాన్, షంషీర్, మనోహర్, పందరబోయిన శ్రీను ఉన్నారు.

చెరుకుపల్లిలో...

చెరుకుపల్లి: సంక్షేమ పథకాలు పొందుతున్న ప్రతి లబ్ధిదారుడిని కలసి వారికి ప్రభుత్వం చేసిన మేలును ఇంటింటికీ వెళ్లీ వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని వివరించాలని ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్ అన్నారు. చెరుకుపల్లి-1 సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని గురువారం ఎంపీపీ ప్రాంరంభించారు, మందుగా సచివాలయం వద్ద సంక్షేమ పథకాల లబ్ధిదారుల బోర్డును ఆవిష్కరించారు, అనంతరం ఎంపీపీతో పాటు మండల వైసీపీ పార్టీ కన్వీనర్, నాయకలు జండాను ఆవిష్కరించి వార్డు పెద్దలతో సమీక్షించారు, గృహ సారధులకు కిట్లు అందజేశారు. మరుసటి రోజు నుంచి మండల నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వలంటీర్లు సమిష్టిగా ఇంటి ఇంటికీ వెళ్లి గడిచిన నాలుగున్నర సంవత్సరాల్లో ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని గత ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మోసాన్ని వివరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగలక్ష్మీ, మండల పార్టీ కన్వీనర్ పైనం ఏడుకొండల రెడ్డి, బండారు రామారావు, జెడ్పీటీసీ మరివాడ పావని, సర్పంచ్ దేవరకొండ వాణి, నాయకులు చెన్ను కోటేశ్వరరావు, పంచుమర్తి చిన వెంకట సుబ్బారావు, తదితర నాయకులు, పార్టీ అనుబంధ బాధ్యులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు సచివాలయంలో..

భట్టిప్రోలు: రాష్ట్రంలో సంక్షేమ పథకాలను తూచా తప్పకుండా అమలు చేసి మ్యానిఫెస్టోలో ప్రకటించినవి కాకుండా అదనంగా మరెన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉదయభాస్కరిలు పేర్కొన్నారు. భట్టిప్రోలు-1 సచివాలయం పరిధిలో గ్రామ సర్పంచ్ దారా రవి కిరణ్మయి అధ్యక్షతన" వై ఏపీ నీడ్స్ జగన్ " (ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక రైల్వే గేటు వద్ద వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. సచివాలయం పరిధిలో నవరత్నాల లబ్ధిదారుల డిజిటల్ డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు.

సీఎం జగనన్నతోనే సంక్షేమ పథకాలు



రేపల్లె జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు

రేపల్లె రూరల్: సంక్షేమ పథకాలు పారదర్శకంగా పేద ప్రజలకు చేరాలంటే మరలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రావాలని మున్సిపల్ చైర్మన్ కట్టా మంగ అన్నారు. పట్టణంలోని 23, 25 వార్డుల సచివాలయాల పరిధిలో గురువారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ (జగన్ అన్న ఎందుకు రావాలి) కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పేద ప్రజల సమస్యలు తెలిసిన వ్యక్తిగా జగనన్న అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేశారన్నారు. అవినీతికి తావులేకుండా పారదర్శకంగా అమలు చేసిన ఘనత జగనన్నదేనన్నారు. భావితరాల భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరూ జగనన్ననే ఎన్నుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా వార్డు సచివాలయాల పరిధిలో నాలుగు సంవత్సరాల కాలంలో వివిధ పథకాల ద్వారా పొందిన లబ్ధిపొందిన లబ్ధిని వివరిస్తున్న బ్రోచర్‌లను ప్రదర్శించారు. అదేవిధంగా మండలంలోని బేతపూడి-1 సచివాలయం పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో మండల కన్వీనర్ గాదె వెంకయ్యబాబు పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. నాలుగు సంవత్సరాల కాలంలో అమలైన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణ, వైస్ చైర్మన్‌లు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, తూనుగుంట్ల కాశీవిశ్వనాథ గుప్త, కమిషనర్ విజయసారధి, కౌన్సిలర్‌లు షేక్ అప్సానా, తులసీ దుర్గాప్రసాద్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ కార్పొరేషన్‌ల డైరెక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో...

ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య



నగరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య చెప్పారు,మండల కేంద్రమైన నగరం గ్రామ సచివాలయం వద్ద గురువారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి నవరత్నాలను ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. గ్రామ సచివాలయ వ్యవస్థతో ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనని కొనియాడారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న, సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే ఆంధ్రప్రదేశ్‌కు సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కావాలన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జెండాను ఎంపీపీ ఎగురవేశారు. తొలుత గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల అమలకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జాలాది మునియ్య, సచివాలయ కన్వీనర్ డాక్టర్ రాజా,గ్రామ సర్పంచ్ ఇంకోల్లు రామకృష్ణ, ఎంపీటీసీ ఉప్పాల వెంకటేశ్వరావు, నోడల్ ఆఫీసర్ ఆశాజ్యోతి, పంచాయతీ కార్యదర్శి అనిల్,గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

ఈ సచివాలయం పరిధిలో నవరత్నాల్లో భాగంగా డీబీటీ, నాన్ డీబీటీ కింద లబ్ధిదారులకు రూ. 75.97 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందినట్లు ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖరరావు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ధూళిపూడి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ బూర్లె రామప్రసాద్, మండల జేఏసీ కన్వీనర్ గోవర్ధనగిరి చినబుజ్జి, కో-ఆప్షన్ సభ్యులు షేక్ సలీమ్, పీజీ అరుణ్ శాస్త్రి, మోర్ల కోటేశ్వర రావు, తలకొల యల మంద.వేల్పూరి చిన్నారి, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, పట్టణ అధ్యక్షులు కుందేటి రమేష్, ఈవోపీఆర్డీ ఊహారాణి, పంచాయతీ కార్యదర్శి కోటా శ్రీనివాసరావు, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, గృహ సారధులు, పంచాయతీ వార్డు సభ్యులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

కొల్లూరులో...


కొల్లూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటా వివరించడం ద్వారా రానున్న ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి వచ్చే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆపార్టీ కొల్లూరు మండల కన్వీనర్ సూర్యదేవర రామకృష్ణ అన్నారు. గురువారం రాత్రి 'ఆంధప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే...' కార్యక్రమంలో భాగంగా కొల్లూరు సచివాలయం-1 పరిధిలోని మండల కన్వీనర్ నివాసంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు రాత్రి భోజనం కార్యక్రమం ముగించిన అనంతరం చేపట్టాల్సిన కార్యచరణపై చర్చలు జరిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, నాయకులు చిలకా ప్రకాశం, ఘంట శివరంగారావు, ఆళ్లమూడి మధు, ఈమని సాంబశివరావు, నర్ర బుల్లిబాబు, ఈమని శంకరరావు, బొర్ర నాగేశ్వరరావు, ఎ. పోతురాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

బాపటలో...

బాపట్ల: రాష్ట్రంలో సంక్షేమం..అభివృద్ధి కావాలంటే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మళ్ళీ రావాలని ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. సంక్షేమ పథకాల బోర్డుల ఆవిష్కరణ కార్యక్రమం బాపట్ల నియోజకవర్గంలో గురువారం ప్రారంభమైంది. మూలపాలెం, బేతనీకాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన మాట్లాడారు. సచివాలయాల వ్యవస్థతో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించిన గొప్పనేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని పేర్కొన్నారు. తెల్లవారుజామునకే పెన్షన్లు చేతపట్టి అవ్వా.. తాతలకు అందిస్తున్నారంటే జగనన్నకే సాధ్యమన్నారు. అభివృద్ధి చేసుకుంటూ సంక్షేమాన్ని అర్హులైన అందరికి అందిస్తున్నారని తెలిపారు.

బాపట్లను జిల్లా కేంద్రంగా చేయటంతోపాటు మెడికల్ కళాశాల ఏర్పాటు చేసేందుకు కృషి జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, కాగిత సుధీర్‌బాబు, మున్సిపల్ కమిషనర్ ఎ.భానుప్రతాప్, ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు, మున్సిపల్ మాజీ ప్రతిపక్షనేత షేక్.సయ్యద్ పీర్, రంగారావు, ఇనగలూరి మాల్యాద్రి, నర్రావుల వెంకట్రావు,చింతల రాజశేఖర్,వడ్డిముక్కల డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెంలో..



లబ్ధిదారుల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న మండల కన్వీనర్

పిట్టలవానిపాలెం: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్న ఘనత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డిలు అన్నారు. పిట్టలవానిపాలెంలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ వై.ఎ స్.జగన్ మోహన్‌రెడ్డి ప్రతి గడపకూ సంక్షేమాన్ని అందించారని గుర్తు చేశారు. అవినీతి లేని పాలనను అందిస్తున్నారన్నారు. ఈనెల 9వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని అన్ని గ్రామ సచివాలయాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. గ్రా మ సచివాలయం వద్ద నవరత్నాల లబ్ధిదారుల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పార్టీ నాయకులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దె ందుకూరి సీతారామరాజు, చేబ్రోలు కృపానందం, బొలగాని సుబ్బారావు,ఏపీ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అహ్మద్ హుస్సేన్, పార్టీ నాయకులు కూసంపూడి దేవేంద్రరాజు, ఎనుముల కోటేశ్వరరావు, అల్లూరి సురేష్, బొలగాని సుబ్బారావు, కుంతం ప్రసన్నరాజు, చేబ్రోలు సురేష్, తూనుగుంట్ల శ్రీనివాసరావు, దేగల శ్రీనివాసరెడ్డి, దోమ తిరుమలరెడ్డి, శ్రీనివాసరావు ఉన్నారు.

నేడు పిట్టువారిపాలెంలో..

ఏపీకి జగనే ఎందుకు కావాలని కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం 11 గంటలకు పిట్టువారిపాలెం గ్రామంలో నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ లీలా శ్రీనివాసరెడ్డి తెలిపారు. తొలుత పిట్టువారిపాలెం గ్రామంలో నూతనంగా రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.

చెకుముకి సైన్స్ సంబరాల బ్రోచర్స్ ఆవిష్కరణ

బాపట్ల అర్బన్: విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథంపై అవగాహన పెంచేందుకు పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు కోట వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. బాపట్ల పట్టణ ప్రభుత్వ ఎస్ఎంజి హై స్కూల్‌లో గురువారం జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు బ్రోచర్‌ల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విభాగమైన విద్యాశాఖ, సమగ్ర శిక్ష అభియాన్ సహకారంతో విద్యాశాఖ అధికారులు విజ్ఞాన చైతన్య కార్యక్రమంలో సహకారం అందించాలన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడు విడతలుగా మండలస్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి పోటీలు 8, 9, 10 తరగతుల విద్యార్థులు కొన్ని లక్షల మంది చెకుముకి సంబరాల్లో హాజరవుతారని వెల్లడించారు. చెకుముకి సంబరాలు జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ ఎం జి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు వై. భాస్కరరావు, జిల్లా అధ్యక్షుడు పి.వి.ప్రసాద్, మాలతి, ఇందిరా, లావణ్య, జయ, మున్వ బేగం, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

రేపల్లె: పట్టణంలోని రేపల్లె డిపో కార్యాలయంలో నేటి ఉదయం 10 నుంచి 11 గంటల వరకు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ జ్ఞాన సుందరం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ పరంగా ఎదుర్కొంటున్న సమస్యలు, సంస్థ అభివృద్ధికి అవసరమైన సూచనలను 9959225423 నంబరు ద్వారా ప్రజలు, ప్రజా సంఘాల సభ్యులు తెలియజేయాలన్నారు.

ఎస్ఎంజీ విద్యార్థినుల ప్రతిభ

బాపట్ల అర్బన్: ఎస్ఎంజీ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినిలు ఎం.పావని, ఎం.జ్యోత్స్న వాలీ బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చారు. అండర్-19 బాల బాలికల విభాగంలో ఈనెల 4న తిరుపతిలో జరిగిన 67వ వాలీబాల్ పోటీలలో ఉమ్మడి గుంటూరు జిల్లా ఎస్ఎంజీ విద్యార్థులు ద్వితీయ సాధించారు. కర్ణాటకలో జరిగే (షిమోగా) జాతీయస్థాయి పోటీలకు విద్యార్థినులు ఎంపికయ్యారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి.వేదవతి విద్యార్థినులను గురువారం అభినందించారు. ఆమె మాట్లాడుతూ జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పీడీ. వై.ఉదయ భాస్కర్, ఉపాధ్యాయులు అభినందించారు.

అనుమతులు లేకుండా ఇసుక తరలించొద్దు

కర్లపాలెం: ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక, మట్టి తరలిస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఆర్‌ఐ కె.రాజు తెలిపారు. కర్లపాలెంలో ముకుంద టీ స్టాల్ సమీపంలో నిలువ చేసిన మట్టిని గురువారం మైనింగ్ ఆర్‌ఐ రాజు పరిశీలించారు. మైనింగ్ అనుమతులు లేకుండా మట్టి నిలువ చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

జాతీయ పోటీలకు ఎంపికైన పల్లవి

బాపట్ల: పట్టణంలోని శ్రీచైతన్య కళాశాల విద్యార్థినీ పులి పల్లవి రాష్ట్రస్థాయిలో జరిగిన ఫెన్సింగ్ పోటీలో బంగారు పతకం సాధించి జాతీయ పోటీలకు ఎంపిక కావటం జరిగిందని ప్రిన్సిపాల్ పత్తిపాటి మోహనరావు తెలిపారు. గురువారం స్థానిక కళాశాల్లో విద్యార్థినికి అభినందన సభ జరిగింది. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మోహనరావు మాట్లాడుతూ పల్లవి ఈనెల 15వతేదీన జమ్ము కాశ్మీర్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు.

దూర విద్యను వినియోగించుకోవాలి

కర్లపాలెం: చదువును మధ్యలో ఆపిన వారు తిరిగి చదువుకునేందుకు దూర విద్యా విధానాన్ని వినియోగించుకోవాలని డీఈవో పివిజెరామారావు తెలిపారు. మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం దూర విద్యపై అవగాహన సమావేశం నిర్వహించారు. డీఈవో మాట్లాడుతూ దూర విద్య ద్వారా పదవ తరగతి, ఇంటర్ చదువుకుని పరిక్షలు వ్రాసి పాసవచ్చునని చెప్పారు. దూర విద్య ద్వారా చదివిన చదువు రెగ్యులర్ విద్యా విధానంతో సమానమేనని ఆయన చెప్పారు. చదువుపై ఆసక్తి ఉన్న వారు తిరిగి చదువును కొనసాగించేందుకు దూర విద్య ద్వారా అవకాశం ఉందని చెప్పారు.